అల్లూరి సీతారామరాజు విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

ఆదివారం 14, ఏప్రిల్ 2024

8 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని కొమ్మంగి సచివాలయం పరిధిలోని ఎనిమిది మంది గ్రామ వాలంటీర్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో రాజీనామాలు చేశారు. కొమ్మంగి సచివాలయం పరిధిలోని 21 మంది గ్రామ వాలంటీర్లు విధులు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో ఎనిమిది మంది గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేసి పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస్ సమక్షంలో ఎంపీడీవో వి వీర సాయిబాబా కి రాజీనామా పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్వర రావు మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నాయకులు గ్రామ వాలంటీర్లపై దుష్ప్రచారం చేస్తున్నారని, తెదేపా ఓటమికి వాలంటీర్లు కీలకం కాబోతున్నామన్నారు. 2024 ఎన్నికలలో వైకాపా విజయం సాధించి ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిగా చేసుకుని గ్రామ వాలంటీర్లు గా మరలా పునః ప్రవేశంతో గిరి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజీనామా చేసిన వాలంటీర్లు కుడుముల అరుణ్ కుమార్, లోచల రాంబాబు, జర్త బాలయ్య, పాంగి రాజేశ్వరి, బచ్చులి సింహాచలం, కొర్ర రమేష్, జర్త చిన్నారావు, డిప్పల సత్తిబాబు ఉన్నారు.

ప్రశాంతంగా ఓపెన్ ఎస్ఎస్సి మూల్యాంకనం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఎస్ఎస్సి ఓపెన్ స్కూల్ స్పాట్ శనివారం సిపిహెచ్ఎస్ తలారిసింగి పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు గాను మొత్తం 22125 పేపర్లకు,26 గ్రూపులు 11 రూంలు 226 మంది సిబ్బంది తో మొదటి రోజు మూల్యాంకనం ప్రశాంతమైన వాతావరణంలో జరిగిందని జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రాహ్మజీరావు, ఏసిజి ఈ శశికుమార్, ఏడీ వినయ్‌మోహన్ పాల్గొన్నారు.

ఎంసీసీ నిబంధనలు పక్కాగా అమలు

పీవో, ఏపీవోల శిక్షణ సదస్సుల్లో కలెక్టర్ విజయ సునీత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఎన్నికల కోడ్ నిబంధనలను సక్రమంగా అమలుచేయాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత స్పష్టం చేశారు. ఎన్నికల అధికారులకు ఎన్నికల ప్రక్రియలో భాగంగా విధులు కేటాయించిన పీవోలు, ఏపీవోలు తప్పకుండా బాధ్యతలను నిర్వర్తించాలని, తప్పించుకోవడానికి ప్రయత్నించవద్దన్నారు. ప్రతిఒక్కరూ శిక్షణ సదస్సులకు హాజరుకావాలని, ప్రతి అంశంపైనా క్షుణ్ణంగా అవగాహన పెంచుకోవా లని, అర్థం కాకపోతే అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈవీఎంలు, వివి పాట్, బ్యాలెట్ యూనిట్ నిర్వహణపై అవగాహన కల్పించారు. పోలింగ్ బూత్ ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏపీ ఆర్ గురుకుల కళాశాలలో జీకే వీధి, కొయ్యూరు, అరకు వ్యాలీ మండలాల పీవో, ఏపీవోల శిక్షణ శిబిరాలను శనివారం ఆమె సందర్శించారు. ఈ క్రమంలో విధులు కేటాయించిన సిబ్బందితో, అధికారులతో కాసేపు మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంవోటీలు శిక్షణ అందిస్తున్న తీరును పరిశీలించారు. పోలింగ్ ఏజెంట్లకు ఐదున్నర గంటలకు పోలింగ్ ప్రారంభిస్తామని సమాచారం అందించాలన్నారు. ఈసందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి, శిక్షణ అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. విధులను అందరూ బాధ్యతగా నిర్వ ర్తించాలని, నిర్లిప్తత పనికిరాదని హెచ్చరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అధికారులకు వారి అర్హతల మేరకు పీవో, ఏపీవో విధులు కేటాయించా మని అందరూ తప్పకుండా హాజరై వారి విధులను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ సదస్సులకు సమయానికి విచ్చేసి అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఈవీఎంల వినియోగం, మాక్ పోలింగ్, ఇతర సాంకతిక అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. టెండర్ ఓటింగ్, ఛాలెంజింగ్ ఓట్‌పై అవగాహన ఉండాలన్నారు. ప్రధానంగా పీవో పాత్ర చాలా కీలకమని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని పీవోలకు సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పూర్తిగా తెలుసుకొని సక్రమంగా అమలుచేయాలని చెప్పారు. అందరి సహకారంతో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరఫున కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఓటింగ్ శాతాన్ని 75 నుంచి 80 శాతం వరకు పెంచేందుకు అందరూ తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్‌డిసి వివిఎస్ శర్మ పీవోలు, ఏపీవోలు, సెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థి పాంగి రాజారావుని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

కార్యకర్తలకు టీడీపీ, బీజేపీ, జనసేన మండల నాయకులు పిలుపు

విశాలాంధ్ర-పెదబయలు:అరకు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పాంగి రాజారావుని అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు సైనికుల ముందుకు సాగాలని తెదేపా నాయకులు పాంగి పాండురంగ స్వామి బిజెపి మండల అధ్యక్షుడు పాంగి రామయ్య జనసేన మండల నాయకులు పి ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పెదబయలు మండల కేంద్రంలో ఉమ్మడి కార్యాలయం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పార్టీ నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి పాంగి రాజారావు గెలుపుకొరకు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చెయ్యాలని మూడు పార్టీల నాయకులు తీర్మానించారు గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్యావంతుడు గిరిజన గ్రామాలు గిరిజనుల కష్టాలు కల్లారా తెలిసిన వ్యక్తి పాంగి రాజారావు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం గిరిజనులను నట్టేట ముంచేసిందని ఇప్పుడు ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. ప్రజలే గమనించాలన్నారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్ ఇవ్వని ఘనత వైకాపా ప్రభుత్వందని అలాగే గిరిజనులకు స్పెషల్ డిఎస్సి తీస్తామని చెప్పి గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా వైకాపా ప్రభుత్వం దేనని విమర్శించారు గిరిజన ప్రాంత అభివృద్ధి చెందాలన్నా జీవో నెంబర్ 3 రావాలన్నా గిరిజన యువతకు ఉద్యోగా అవకాశాలు మెరుగుపడాలన్న ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి పార్టీ నాయకులు, కొర్ర బాబు రావు, శ్రీశైలం శ్రీను, పార్థనీ నాగరాజు, లైకోన్, తిరుపతి, సత్యనారాయణ, పీ ధర్మన్న, కె.రాంబాబు, పీ చిన్నయ్య, కె విరము నాయుడు, వి మోహన్ రావు, అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే లక్ష్యంగా సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం గ్రామ పంచాయతీలలో ఎదురుపల్లి గ్రామాలలో ఆ పంచాయతీ సర్పంచ్ సుభద్ర ఆధ్వర్యం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల ఎంపీపీ బోయిని కుమారి, వైసీపీ జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్ సారథ్యం వహిస్తూ మాట్లాడుతూ ఈసారి ఎన్నికల కురుక్షేత్రంలో ప్రియతమ నాయకుడు, ఆదివాసి గిరిజనకు ముద్దుబిడ్డ పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని మత్స్యరాస విశ్వేశ్వరరాజు అఖండ మెజారిటీతో గెలిపించేందుకు సమిష్టిగా పరిచేయాలని పిలుపునిచ్చారు. గూడెం కొత్త వీధి మండల ప్రజానీకమంతా సంసిద్ధమై, ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి సంక్షేమ అభివృద్ధిని కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి ధ్యేయంగా దేశంలో మరే రాష్ట్రం కనీసం ఊహించని విధంగా మన రాష్ట్రంలో సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టింది మన ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకంగా, అవినీతి, వివక్ష లేకుండా సంక్షేమమే అభివృద్ధి పథకాలు అందేలా చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమానికి సొసైటీ చైర్మన్ వంతల అరుణకుమార్ ఎంపీటీసీలు, వివిధ పంచాయతీల సర్పంచులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, మండల వైసీపీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఇతరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభంజనం సృష్టించబోతోంది..

అరకు నియోజకవర్గ కూటమి అభ్యర్థి రాజారావు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోగల పినకోట జీనపాడు పంచాయతీల పరిధిలో గల పలుమార్ముల గ్రామాలలో శనివారం పర్యటించి గిరిజనులతో మమేకమయ్యారు. కూటమితోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి దశలో పయనిస్తాయని చెప్పి నాయన అయ్యా గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఆరా తీసిన ఆయన వైకాపాలనలో అభివృద్ధి అటకెక్కిందని ఆరోపించారు. కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పంచాయతీల అభివృద్ధి లేకుండా చేసిందని చెప్పినాయన కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపిస్తే గిరిజన గ్రామాల రూపురేఖలు మారుస్తామని చెప్పారు ఐదేళ్లలో రాష్ట్రం గిరిజన ప్రాంతాల సైతం అంధకారంలో కి వెళ్లిపోయాయని అభివృద్ధి మచ్చుకైన కనిపించడం లేదని చెప్పారు ఈ కార్యక్రమంలో పైనంపాడు ఎంపీటీసీ సభ్యుడు తమన్న తెదేపా మండల అధ్యక్షులు బుజ్జి బాబు కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో గిరిజన విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో ఇద్దరు గిరిజన విద్యార్థులు సత్తా చాటారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 21 సెంచరీ ఎడ్యుకేషన్ సొసైటీ అందిస్తున్న సివిల్స్ మొదటి బ్యాచ్ లో శిక్షణ పొందిన సీదరి శ్రీనివాస్, ఈ ఏడాది శిక్షణ పొందుతున్న గుజ్జెలి కమల్ భార్గవ్ మార్చి నెలలో జరిగిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో ప్రతిభ కనబరిచి గ్రూప్ 1మెయిన్స్ కు అర్హత సాధించారు. మెయిన్స్ కు అర్హత సాధించిన శ్రీనివాస్, కమల్ భార్గవ్ లను ఐ టి డి ఏ ప్రాజెక్ అధికారి వి. అభిషేక్, 21వ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ సెక్రటరీ కె. ధరణి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిద్దరూ ఎస్సై ఉద్యోగాలు సాధించారని ధరణి తెలిపారు. సివిల్స్‌లో ర్యాంకులు సాధిస్తారని ఆకాంక్షించారు.

రబీ పంటలకు నీటి విడుదల నిలిపివేత

విశాలాంధ్ర-సీలేరు... డొంకరాయి జలాశయం నుంచి గోదావరి డెల్టా రబీ పంటలకు విడుదల చేసే నీటిని శనివారం సాయంత్రం నుంచి నిలుపుదల చేశామని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కెకెవి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీలేరు కాంప్లెక్స్‌లో విద్యుత్ ఉత్పత్తి అనంతరం విడుదలయ్యే నీరు గోదావరి డెల్టాకు చేరుతుందని, అయితే పొల్లూరులో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తేనే 3500 క్యూసెక్కుల నుంచి 4వేల క్యూసెక్కుల వరకు మాత్రమే నీరు విడుదల అవుతుందని, రబీ సీజన్‌లో మార్చి, ఏప్రిల్ నెలలో అధికంగా నీరు అవసరం ఉన్న నేపథ్యంలో ఇరిగేషన్ అధికార్లు 7వేల క్యూసెక్కుల వరకు రబీ పంటలకు అవసరముంటుందని జెన్‌కో ఉన్నతాధికారులు విన్నవించడంతో ఈ మేరకు ఏప్రిల్ ఒకటి నుంచి శనివారం సాయంత్రం వరకు డొంకరాయి జలాశయం గేట్ల ద్వారా నేరుగా(విద్యుత్ ఉత్పత్తి లేకుండా) 3500 క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. విద్యుత్ ఉత్పత్తి లేకుండా ఇప్పటి వరకు గోదావరి డెల్టాకు 4248 టీఎంసిల నీటిని విడుదల చేశామని, ప్రస్తుతం సీలేరు కాంప్లెక్స్‌లో 5 నుంచి 6మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని ఎస్ఈ తెలిపారు.

ఇంటర్‌లో బోయిన శ్రీవల్లి సత్తా

విశాలాంధ్ర - అరకులోయ రూరల్ : తాజాగా విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బొడ్డ చెట్టు కాలనీ గ్రామానికి చెందిన బోయిన శ్రీవల్లి 1000 మార్కులకుగాను 985 మార్కులు సాధించి తన సత్తా చాటారు. గత ఇంటర్ మొదటి సంవత్సరంలో 400 మార్కులకు గాను 435 మార్కులు సాధించి అల్లూరి జిల్లాలో ని ఎవరికి లేని మార్కులతో సత్తా నిరూపించుకుంది. గతంలోనూ పదవ తరగతిలో 600 మార్కులకు 592 మార్కులను సాధించింది. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు బోయిన భీమన్న, సుమిత్ర ఏపీఎండీసీతో పాటు ఆ గ్రామంలో ఉన్న గ్రామస్తులు బోయిన శ్రీవల్లిని అభినందించారు.

పోలింగ్ సమర్ధవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-సాలూరు టౌన్/కురుపాం : 2024ఎన్నికల్లో పోలింగ్ పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని సమర్థంగా విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాలూరు నియోజక వర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, కురుపాం నియోజక వర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల ప్రక్రియలో పాటించవలసిన ప్రవర్తనా నియమావళి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధులు నిర్వహన తదితర అంశాలపై అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఎన్నికల్లో భాగస్వామ్యం అయినందుకు చిత్తశుద్ధితో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని భావించి ఎటువంటి ఆరోపణలు లేకుండా స్వేచ్ఛగా ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు కీలకమని అన్నారు. ఎక్కడ ఎటువంటి లోపాలు తలెత్తకుండా ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు ఏమైనా అనుమానాలు ఉంటే శిక్షణలో పూర్తిస్థాయిలో నివృత్తి చేసుకోవాలన్నారు. మాక్ పోలింగ్ మొదలుకొని స్ట్రాంగ్ రూములో ఈవిఎంలు భద్రపరిచేవరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నడుచుకోవాలని, ఎవరైనాఅతిక్రమించిన, నిర్లక్ష్యం చూపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ పూర్తయిన తరువాత ప్రిసైడింగ్ అధికారి డైరీ రాయడం, ఫారం 17 సి నింపడం వంటి చర్యలపై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. బేలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్ లను కలిపే కేబుల్స్ ఉపయోగించడంలో తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఇవియంల మోరాయింపు వంటి అంశాలు ఉత్పన్నం కావని ఆయన స్పష్టం చేశారు. కేబుల్స్ కలపడంలో శిక్షణా సమయంలో పలుమార్లు ఆసక్తి చూపించాలని సూచించారు. సెక్టార్ అధికారులు సైతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ పైన, ప్రిసైడింగ్ అధికారుల విధులు పైన సెక్టార్ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని, వారికి తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసే స్థాయిలో ఉండాలని ఆయన అన్నారు. సెక్టార్ అధికారులు ఎన్నికల కమిషన్ కు ఫస్ట్ రెస్పాండర్‌గా ఉంటారని ఆయన తెలియజేస్తూ ఆమేరకు అన్ని విధులపట్ల అవగాహన ఉండాలని, తగు సమాచారం కలిగి ఉండాలని ఆయన ఆదేశించారు. మాక్ పోలింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, సాలూరు శాసనసభ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి సి.విష్ణుచరణ్, తహశీల్దార్లు మరియు పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి, కురుపాం శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.వెంకటరమణ, తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులు తప్పడానికి ప్రభుత్వమే కారణం

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి రవికుమార్

విశాలాంధ్ర-బెలగాం : ఇంటర్ విద్యార్థుల ఫెయిల్‌కు ప్రభుత్వమే కారణమని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి బి.రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు పెద్ద పీటిక వేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్కడా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వని దుస్థితి ఉందని, కనీసం పాఠాలు బోధించే ప్రభుత్వ అధ్యాపకులు కూడా తగిన సంఖ్యలో లేరని విమర్శించారు. విద్యార్థులకు సరైన మౌలిక వసతులు లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఏ విధంగా చదువుకుని ఉత్తీర్ణత సాధిస్తారని ప్రశ్నించారు. అమ్మ ఒడి విద్యాదీవెన అని చెప్పి పబ్బం గడిపారని ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో విద్యార్థులకు అమ్మబడి, విద్య దీవెన జమ కాలేదన్నారు. అలాగే ప్రభుత్వ హాస్టల్స్ కు కొన్ని నెలల నుండి మెస్ బిల్లులు విడుదల చేయలేదన్నారు. దీనివలన హాస్టల్ వార్డెన్లు సరైన సమయానికి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీసం తినడానికి తిండి చదువుకోవడానికి పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోతే వారి విద్యాభ్యాసం ఎలా మెరుగుపడుతుందని ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో వేల సంఖ్యలో విద్యార్థులు ఫెయిలయ్యారని వాళ్ళని అమ్మబడి విద్య దీవెన కాపాడలేకపోయాయని అన్నారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఫెయిల్ అవ్వడానికి ఇక పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యమే కారణమని విమర్శించారు.

మొక్కజొన్న రైతులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-బలిజిపేట : మండలంలోని వంతరాంవద్ద రోడ్డుపై ఉన్న మొక్కజొన్న పంటను చూసిఉమ్మడి పార్టీల అభ్యర్థి బోనెల విజయ్‌చంద్ర అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారికి న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వంతరం వెళ్తుండగా ఊరు ముందు రోడ్డు పైన ఉన్న మొక్కజొన్న రైతులతో మాట్లాడి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్న విజయ్ చంద్రఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చాక మొక్క జొన్న పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తామని అన్నారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు పెంకి వేణుగోపాల్, పెంకి రామ్మోహన్ నాయుడు, గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

డీఈవో డాక్టర్ జగన్మోహన్‌రావు

విశాలాంధ్ర-కొమరాడ : విద్యార్థులు ఆరోగ్యం పట్ల వైద్యులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామంలో జ్వరాలు,వ్యాదులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన కళ్ళికోట గ్రామంలో . ఫీవర్ సర్వలెన్స్,డ్రైడే ఏ మేరకు వైద్య సిబ్బంది చేపడుతున్నదీ గ్రామంలో పరిశీలించారు.జ్వర లక్షణాలతో ఎవరైనా ఉన్నారా అని ఆరా తీస్తూ, ఇళ్ళల్లో దోమతెరల వినియోగంపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.చెత్త తొట్టెలు వినియోగిస్తున్న తీరును పలు షాపుల వద్ద తనిఖీ చేశారు.రోగాలు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యమని గ్రామస్తులకు తెలియజేస్తూ,అందరూ డ్రైడే పాటించాలని తద్వారా దోమల వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు.వేసవి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.దీర్ఘకాలిక రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిశీలన చేశారు.స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిశీలన చేశారు.మంచి నీరు ఎక్కువగా త్రాగాలని,అందువల్ల డీహైడ్రేషన్ చెందకుండా ఉంటామని తెలిపారు.అనంతరం డాక్టర్ జగన్ అక్కడ హెల్త్ వెల్నెస్ కేంద్రంలో రికార్డులు తనిఖీ చేశారు.జ్వర లక్షణాలతో ఎంతమంది వస్తున్నారు, నిర్ధారణ పరీక్షల నివేదికలు రికార్డులో పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ గుర్తిస్తే వెంటనే చికిత్స అందజేసి, జ్వరం తగ్గేవరకూ పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కేంద్రంలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,నిర్ధారణ పరీక్షల కిట్లు లభ్యత,వైద్య పరికరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, పిహెచ్ఎన్ విజయకుమారి, వైద్య సిబ్బంది రామకృష్ణ,నరేంద్ర,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుచ్చిమి, సూరంపేట, జోగంపేట గ్రామాల్లో టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని గుచ్చిమి, సూరంపేట, జోగంపేట గ్రామాల్లో ఆయాగ్రామాల టిడిపినేతలు ఇంటింటికి వెళ్లి బాబు భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం గూర్చి, టీడీపి మినీ మేనిఫెస్టో గూర్చి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయనున్న బోనెల విజయ్ చంద్రకు ఓటువేసి గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటర్లంతా ఆలోచించి ఓటు వేయాలని వారు కోరుతున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాలవారిని ఆదుకుంటుందని వారు తెలియజేస్తున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బొమ్మినాయని లక్షణరావుగంగమ్మ, టిడిపి నాయకులు బూరాడ చిరంజీవి, మరిశర్ల సంజీవినాయుడు, దాసరి శ్రీనివాసరావు, తాన్నకూర్మినాయుడు, గుంప స్వామి, జక్కుఫకీరునాయుడు, మత్రాపు సత్యనారాయణ, తాన్నసత్యనారాయణ, బొంగు రామకృష్ణ, పోల శ్రీనివాసరావు, పెంట భాను ప్రకాష్, మత్రాపు యోగేశ్వరరావు తదితరులు వారివారి గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. ఇదిలా ఉండగా అన్ని గ్రామాల్లో బాబు భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం, ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా ఆయా గ్రామాల నాయకులు చేస్తున్నారని మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు పెంట సత్యం, రౌతు వేణు గోపాలనాయుడులు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఆశీర్వదించండి

వైసీపీ అభ్యర్థి పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి ,గడపగడపకూ అందిన సంక్షేమ పథకాలు చూసి మరోమారు రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వాదం ఇవ్వాలని సిటింగ్ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి శనివారం తూర్పు ముఠా గ్రామాల్లో ప్రచారంలో కోరారు. పొడి, రస్తాకుంటుబాయి, గొటివాడ పంచాయతీలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ఆయా పంచాయతీ పరిధిలోని చేపట్టిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తీసుకున్న చర్యలు, ప్రతీ ఇంటికి అందించిన సంక్షేమ పథకాలు గుర్తు చేశారు. ఎన్నికలు కోసం ఉమ్మడి కూటమి చేసే మోసపూరిత హామీ లను నమ్మోద్దని సూచించారు.అందరూ ఆర్థికంగా బాగుండాలని కోరుకుంటే రాభోయో ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి,ఎంపీ అభ్యర్థిగా తనూజా ను ఫ్యాను గుర్తు పై ఓటు వేసి అత్యధక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల దృష్ట్యా నిరంతర పటిష్ట నిఘా ఉండాలి

విశాలాంధ్ర-పాచిపెంట : సాధారణ ఎన్నికల దృష్ట్యా ఆంధ్రా, ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టల వద్ద నిరంతర పటిష్ట నిఘా ఉండాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. మండలంలో గల పద్మాపురం, పి కోనవలస చెక్ పోస్టలను కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్ పోస్టుల వద్ద కేసుల నమోదు, నగదు, వాహనాలు సీజ్ చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్రమ మద్యం, నగదు తరలించకుండా 24 గంటలు నిరంతర పటిష్ట నిఘాను పెట్టాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా చెక్ పోస్ట్ తనిఖీలను కంట్రోల్ రూమ్ నుండి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. చెక్ పోస్టుల నుండి సీసీ కెమెరాలు పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విధమైన ఉదాసీనతను ప్రదర్శించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రజలు తమతో పాటు తీసుకువెళ్ళే నగదు, బంగారం, ఆభరణాలు వంటి వాటికి విధిగా ఆధారాలు కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మద్యం, మాదక ద్రవ్యాలు రవాణాపై గట్టి నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డిఎ కూటమికి ఎంఆర్‌పిఎస్ మద్దతు

విశాలాంధ్ర-సీతానగరం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు సహకరిస్తామని తెలియజేసిన తెలుగుదేశంపార్టీ,జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీలకు(ఎన్ డి ఏ కు)మద్దతు ఇస్తున్నట్లు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పులిడేవిడ్ మాదిగ తెలిపారు .ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు కూడా మద్దతు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. చినభోగిలి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన స్థానిక నేతలతో కలిసి మాట్లాడారు.పార్వతీపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న బోనెల విజయ్ చంద్రకు, అరకు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కొత్తపల్లి గీతకు మాదిగలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కళ్యాణ బలరాం, హరియాల. సోములు సురగాల. సుధ,పెంకిభాను చెరుకుబల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ ప్రచారాల్లో పాల్గొనరాదు

రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవ్వరూ కూడా రాజకీయ ప్రచారాల్లో పాల్గొనరాదని పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఎంసీసీ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉద్యోగులపై నిఘా ఉంచుతారని తెలిపారు. అదే విధంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో ఉన్న నిబంధనలను ఎవ్వరూ అతిక్రమించకూడదని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకొంటామని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

వైకాపాకు సత్యనారాయణ అందించిన సేవలు మరువబోము

వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-చింతపల్లి : దివంగత చిందాడ సత్యనారాయణ వైకాపాకు అందించిన సేవలను మరువబోమని ఆపార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. వైకాపా చింతపల్లి ఎంపీటీసీ 2 గా ఉన్న జయలక్ష్మి భర్త అయిన చిందాడ సత్యనారాయణ (సతీష్) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల స్వర్గస్తులైన విషయం పాఠకులకు తెలిసిందే. ఆయన పెద్దఖర్మను కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సతీసమేతంగా విచ్చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగ రావులు పార్టీ శ్రేణులతో కలిసి దివంగత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పతివియోగంతో దుఃఖంలో మునిగి ఉన్న జయలక్ష్మిని ఓదార్చారు. సత్యనారాయణ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వైకాపాకు సత్యనారాయణ అందించిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎంతో మంది కార్యకర్తలు పార్టీలో పనిచేస్తున్నారని, ఆయనను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ అనూష దేవి, పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, ఎర్ర బొమ్మల సర్పంచ్ ఎల్ పండయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి, సోషల్ మీడియా కన్వినర్ అల్లాడ నాగేష్, గొందిపాకల ఎంపీటీసీ తాంబేలు మోహన్‌రావు, వైకాపా నాయకుడు సింహాచలం, దారబాబు, నాగేశ్వరరావు, చింతపల్లి వార్డు సభ్యులు, అధిక సంఖ్యలో సత్యనారాయణ అభిమానులు, అంబేద్కర్ కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపిలోకి 150 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆధ్వర్యంలో శనివారం 12వ వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆవార్డు నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో మేదర వీధి రాముల వారి కళ్యాణ మండపంలో పార్టీ కండువా వేసుకొని చేరారు. పార్టీలో చేరిన వారిలో ప్రధానంగా పిల్లి ప్రతాప్, పిల్లి కృష్ణ, పిల్లి శివాజీ, పోల చిన్నారావ్, పిల్లి యాకాశి, ఆరి తాతబాబు, పిల్లి శ్రీను, ఆరి వెంకటేష్, పిల్లి రాంబాబు, పిల్లి పవన్, పోల సూకరాజు, పోల రాము, ఆరి చిన్నారావ్, పిల్లి కల్యాణి, ఆరి కుమారి, పోల పద్మ, పోస్ట్ సీతమ్మ, పోస్ట్ నీల లతో పాటు మొత్తం 150 కుటుంబాలు మేదర వీధి, మహంతి వీధి, గంటా వీధి, బండి వీధుల నుండి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ మీరందరూ కూడా కలిసికట్టుగా పనిచేసి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించు కునేందుకుగాను అందరూ పనిచేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలని, అలానే తనను కూడా ఎంఎల్ఏ గా గెలిపించు కొన్నచో మీ అందరికీ వ్యక్తిగతంగాను మరియు మన వీధుల్లో గల సమస్యలను సైతం పరిష్కరించడం జరుగుతుందని, అలానే మన వీధిలో నిర్మించ తలపెట్టిన కల్యాణ మండపం కొరకు తన పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్ తాడ్డి అరుణ శంకర్రావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, శుభలేఖ శ్రీను, పెద్ద రెడ్డి, చిట్టి కన్నా, త్రినాధ, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

నిరంతరం వాహనాలు ఎఫ్ఎస్ టీముల తనిఖీలు

విశాలాంధ్ర-సీతానగరం: ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూచ తప్పకుండా పాటించాలని తెలియజేస్తూ వాహనాలను మండల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు(ఎఫ్. ఎస్ టి బృందాలు) ముమ్మరంగా తనిఖీలను చేస్తున్నారు.చిన్నారావు ఆధ్వర్యంలో ఒక టీం,మురళీ ఆధ్వర్యంలో మరో టీము మండల కేంద్రములో ఉంటూ ముమ్మరంగా తనిఖీలను చేస్తున్నారు.సి విజిల్ పిర్యాదులు కూడా పరిష్కారం చేస్తున్నారు.ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో కూడా పోలీస్ సిబ్బంది కూడా వాహనాల తనిఖీలను చేస్తున్నట్లు తెలిపారు.ఇదిలా వుండగా జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు పార్వతీపురం ఆర్ ఓ ఆదేశాలు సూచనలు మేరకు ఖచ్చితంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. 24గంటలపాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పరిశీలన చేస్తూ వాహనాలు తనిఖీలు, ఎన్నికల ప్రచారాన్ని టీములు దగ్గరుండి రికార్డింగ్ చేయడం తదితర కార్యక్రమాలని మండల స్థాయిలో ఎంపిడిఓ ఈశ్వరరావు అధ్యక్షతన మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టును తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్ లు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రతీ రోజు పార్వతీపురం ఆర్ ఓ ఆర్డీఓ హేమలత ఇస్తున్న ఆదేశాలు, సూచనలు సలహాలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మండల స్థాయిలో ఉండే సెక్టోరియల్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగు కేంద్రాల సందర్శన, వారికి ఎన్నికల సమాచారాన్ని తెలియజేస్తున్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటునువేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

వైఎస్సార్సీపీ అభ్యర్థి జోగారావు విజ్ఞప్తి

విశాలాంధ్ర-సీతానగరం: రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి గతఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలనుచూసి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్ జగన్మోహన్రెడ్డిని రెండోసారి సీఎంగా, తనకు రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని సిటింగ్ ఎమ్మెల్యే,పార్వతీపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అలజంగి జోగారావు తెలిపారు. శనివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని మండలంలోనిబుడ్డిపేట గ్రామంలో నిర్వహించారు. అయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి కుంకుమబొట్టు పెట్టి ఆశీస్సులు అందజేసారు. నియోజకవర్గంలో గతఐదేళ్లుగా యెనలేని అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అందరికీ 24గంటలపాటు అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు రెండోసారి అవకాశాన్ని ఇవ్వాలని ఆయన ఇంటింటికి వెళ్ళి అవ్వాతాతలని, అక్కాచెల్లెళ్ళను, యువతీ యువకులను, వయోజనులను, వికలాంగులని, వృద్ధులను కలిసి ఓటును వేయాలని కోరుతున్నారు. రోడ్డుపై ఆర్టీసీ బస్సు వెళుతున్న సమయంలో పాసింజర్లను కూడా కలిసి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈప్రచార కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, ఎంపిపి బలగ రవనమ్మ శ్రీరాములునాయుడు, జెడ్పీటిసి మామిడి బాబ్జి, పిఎస్ఎన్, సవరపు రామారావు, మాజీ ఎంపీపీ రత్నాకర రావు, ఎంపిటిసిలు బురిడిసూర్యనారాయణ, ఎస్ కిరణ్ కుమార్, శంకరాపు వెంకటరమణ, సురేష్, మాధవ, రమేష్, సురేష్, కురమాన శ్రీనివాసరావు, బొన్నాడ తిరుపతిరావు, బొంగు తిరుపతిరావు, ముకుంద, మురళి, గొంగాడ లక్ష్మణ, గోపాల్, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

బాబు భవిష్యత్ గ్యారంటీ శంఖారావం

- సూపర్ సిక్స్ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం
- టీడీపి క్లస్టర్ ఇంచార్జి లక్ష్మణరావు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని తన పరిదిలోగల 12 గ్రామ పంచాయతీలలోని 15 గ్రామాల్లో బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారంటీ, శంఖారావం, సూపర్ సిక్స్ కార్యక్రమాలతో పాటు టీడీపీ మినీ మేనిఫెస్టో పై విస్కృత ప్రచారం చేస్తున్నట్లు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బొమ్మినేని లక్ష్మణరావు తెలిపారు. అరకు పార్లమెంట్ పరిధిలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలోశతశాతం తాను విజయవంతమయినట్లు ఆయన తెలిపారు. తనపరిధిలోని అన్నిగ్రామాల్లో టిడిపి కార్యక్రమాలపై విస్తృత ప్రచారాన్ని చేయడం జరుగుతుందన్నారు. తనతో పాటు యూనిట్ ఇన్చార్జిలు కొల్లి సురేష్, శంకరరావు, కర్రి శంకర్రావు సోమిరెడ్డి రమేష్ లు కూడా కష్టపడి పని చేస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు ఆయా పరిధిలో బూతు ఇంచార్జీలు కుటుంబ సారథులు కూడా చేస్తూ టిడిపి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర విజయం తథ్యమన్నారు. తనగ్రామం జోగంపేటలో బొమ్మినాయిని శ్రీనివాసరావు, బొమ్మినాయిని గంగమ్మ, మాజీ సర్పంచ్ పోల వెంకటనాయుడు, జనసేన నాయకులు కళ్ళెంపూడి ధనుంజయ నాయుడు, కళ్ళెంపూడి సత్యనారాయణలు కూడా నిరంతరం అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

పార్వతీ, పరమేశ్వరుల విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

విగ్రహ ఏర్పాటుకు విరివిగా విరాళాలు ఇవ్వండి

విశాలాంధ్ర-చింతపల్లి : మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని అంతర్ల సోమలింగేశ్వర ఆలయ సమీపంలో గ్రామస్తులు కవడం సోమరాజు, సోమలింగంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే పార్వతి పరమేశ్వరుల విగ్రహ ఏర్పాటుకు స్థానిక పురోహితుడు సాగిన జగన్ చేత శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య విచ్చేసి కార్యక్రమానికి లాంచనంగా శంకుస్థాపన కార్యక్రమం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో కొండపై భక్తులకు అనుకూలమైన ప్రదేశంలో విగ్రహ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విగ్రహ ఏర్పాటుకు దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ విగ్రహాన్ని విశ్వహిందూ పరిషత్ సద్గురు సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోరాబు చిన్నయ్య పడాల్, కవడం కొత్తన్న దొర, కోరాబు లింగన్న పడాల్, మొట్టడం రామారావు, శోభ సత్యవతి, మొట్టడం శాంతి కుమారి, కవడం సోమలింగం, సాగిన లెల్లిన్, అరడ శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

యూనియన్ బ్యాంక్ మేనేజర్ నారాయణరావు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రతి ఒక్కరికి బ్యాంకింగ్ సేవలపై అవగాహన అవసరమని చింతపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి నారాయణరావు అన్నారు. మండలంలోని లంబసింగి కొర్రు బయలు గ్రామంలో ఆర్థిక అక్షరాస్తి కేంద్రం ఆధ్వర్యంలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్న మొత్తం నుండే పొదుపు ప్రారంభించాలని, పొదుపు సొమ్ము భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఉపయోగపడేలా ఉండాలని, బ్యాంకులో ఉండే సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇన్సూరెన్స్ పొందే విధంగా లబ్ధిదారులు ఆలోచన చేయాలన్నారు. డ్వాక్రా సంఘాలు తప్పకుండా పొదుపు చేసే విధంగా ప్రణాళిక చేసుకోవాలన్నారు, ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు డీ ప్రభాకర్ రావు, వి వెంకట్, అధిక సంఖ్యలో గ్రామస్తులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

ఏకమైన తెలుగుదేశం పార్టీ కేడర్

అభ్యర్థి గెలుపే లక్ష్యం కావాలని పిలుపు..

విశాలాంధ్ర-కురుపాం : ఇప్పటివరకు కురుపాం నియోజకవర్గంలో రెండు వర్గాల గా ఉన్న తెలుగు దేశం పార్టీ కేడర్ అధిష్టానం ఆదేశాల మేరకు శనివారం ఏకతాటిపైకి వచ్చి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం అరకు పార్లమెంటు ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ కిడారి శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వేర్వేరు గా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఇరువర్గాలు ఇకనుంచి ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి, ఎంపీ అభ్యర్థి కొత్త పిల్లి గీత విజయానికి సైనికుల్లా పని చేయాలని కోరారు. 73ఏళ్ళ వయసు లో చంద్రబాబు రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు కోసం ఎంతగానో శ్రమిస్తున్నారని అభ్యర్థి తోయక జగదీశ్వరి అఖండ విజయం ఆయన కు బహుమతి గా ఇవ్వాలని కోరారు. ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి తన రాజకీయ వారసురాలు అని దశాబ్దాల కాలంగా తనను ఆదరించిన నియోజకవర్గంలో ఓటర్లుగా తన వారసురాలు జగదీశ్వరి ని ఓటు వేసి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు.తనకు ప్రజలే ఆస్తి అని , ఇప్పటి వరకు ఏదైనా పొరపాటు జరిగితే పెద్ద మనసు తో మన్నించాలని సూచించారు.ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి చేతకాని దాని విమర్శించే వారికి జగదీశ్వరి విజయం చెంప పెట్టు కావాలని రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ పిలుపునిచ్చారు.. ఇరువురు కలయిక తెలుగు దేశం పార్టీ కేడర్ లో మరింత ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. ప్రతీ చోటా పొరపాట్లు జరుగుట సర్వసాధారణం అని ఇంకా నుంచి అందరం వ్యక్తి గత అహం పక్కన పెట్టి ఉమ్మడి అభ్యర్థిని తోయక జగదీశ్వరి, ఎంపీ అభ్యర్థి కొత్త పిల్లి గీత విజయానికి శత్రుచర్ల విజయరామరాజు ఆధ్వర్యంలో పనిచేసేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే తోయక జగదీశ్వరి అఖండ మెజారిటీతో గెలుపించాలని నియోజకవర్గ పరిశీలకులు అరేటి మహేష్ కోరారు. నాయకులు నంగిరెడ్డి మధుసూదనరావు, వెంకటనాయుడు, గులిపల్లి సుదర్శన్, బిడ్డిక పద్మావతి, తమ్మయ్య, డి.సత్యన్నారాయణ, కడాయి, పువ్వల లావణ్య, దొంకాడ రామక్రృష్ణ, మర్యాదను పురుషోత్తం, గురాన శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన లంబసింగి ఘాట్ రోడ్డు రక్షణ గోడలు

తరచు ప్రమాదాలతో బెంబేలెత్తుతున్న వాహనదారులు.

రక్షణ గోడలు నిర్మించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

విశాలాంధ్ర-చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్ లంబసింగి కొండ రహదారిలో (ఘాట్ రోడ్డు) శిధిలావస్థకు చేరిన రక్షణ గోడలతో ప్రమాదాలు పొంచి చూస్తున్నాయి. రక్షణ గోడల మరమ్మతులు నిర్వహించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయువలసిన ఆర్ అండ్ బి అధికారులు చూచి చూడనట్లుగా వ్యవహరిస్తున్న నేపద్యంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.. ఇటీవల కాలంలో భారీ వాహనాలు సైతం రక్షణ గోడలు లేక ప్రమాదాలు సంభవించి అనేకమంది మృత్యువాత పడిన సంఘటనలు లేకపోలేదు. చింతపల్లి నర్సీపట్నం ప్రధాన రహదారిలోని లంబసింగి ఘాటి రోడ్డులో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించకపోవడం, అదే క్రమంలో రహదారికి ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించకపోవడం వలన తరచూ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు వాహన చోదకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా రహదారులు భవనాల శాఖ ఉన్నతాధికారులు స్పందించి లంబసింగి కొండ రహదారికి (ఘాటి రోడ్డు) ఇరువైపులా రక్షణ గోడలు పునర్నిర్మించి, రహదారికి ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహన చోదకులు, ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వంతరాం గ్రామంలో టిడిపి ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర-బలిజపేట : రానున్న ఎన్నికల్లో టీడీపీఅధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు అంతా కష్టపడి పనిచేయాలని, సూపర్ సిక్స్ కార్యక్రమాలను అందరికీ తెలియజేయాలని పార్వతీపురం నియోజక వర్గం ఉమ్మడిపార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండలంలోని కృష్ణరాయపురం గ్రామంలో ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన అభ్యర్థి విజయ్ చంద్రక ఘనస్వాగతం పలికి మహిళలు హారతులు పట్టి, కుంకుమ బొట్టును పెట్టి స్వాగతం పలికారు. భాబు ష్యూరిటీ-భవిషత్ గ్యారంటీ కార్యక్రమం గూర్చి, సూపర్ సిక్స్ కార్యక్రమాలు, ఉమ్మడి పార్టీల మ్యాని ఫెస్టు తెలుసుకొని తనకు ఎమ్మెల్యేగా ఓటు వేయాలని, అరకు ఎంపీ కొత్తపల్లి గీతకు ఎంపీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పలువురు టిడిపిలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో జనసేన రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పాలూరు బాబు, టీడీపి నాయకులు పెంకి వేణు గోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతును ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర-కూనవరం... రైతు వ్యతిరేక చట్టాలు చేయడం ద్వారా అటు కేంద్ర ప్రభుత్వం వరదలు తుఫాన్‌ల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు రైతుని ఆదుకోవడంలో విఫలమయ్యాయని రైతు సంఘం నాయకులు ఆవుల మురళి ఆరోపించారు శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు గడిచిన ఐదేళ్ల కాలంలో సొసైటీ రుణాలు లేవని, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు లేవని, రైతులకు బ్యాంకు రుణాలు లేవని వరదలకు తుఫాన్లకు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం లేదని విమర్శించారు అటు కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా రైతు లోకానికి శాపంగా పరిణమించిందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పాయం సీతారామయ్య మేకల నాగేశ్వరరావు కొమరం పెంటయ్య బొగ్గా వెంకమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలు సహకరించాలి.. ఎస్సై

విశాలాంధ్ర-సీలేరు... ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని సీలేరు ఎస్సై జె.రామకృష్ణ అన్నారు. శనివారం దుప్పులవాడ పంచాయతీ రాళ్లగెడ్డ గ్రామంలో పర్యటించారు. అనంతరం గిరిజనులతో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని గ్రామ ప్రగతికి, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఎటువంటి గొడవలు, వర్గ పోరాటాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికల నిర్వహించడానికి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.